# శ్రీ వేపచేదు విద్యా పీఠము

# Vepachedu Educational Foundation, Inc.

## మన సంస్కృతి
## Mana Sanskriti

పార్థివనామ సంవత్సరము, వైశాఖ మాసము, ౫౧౦౭ కలియుగము, ౧౯౨౭ శాలివహనశకము,
౨౦౬౨ విక్రమార్కశకము
౨౦౦౫ క్రీస్తుశకము, జూన్ మాసము

### జల్లేపల్లి హనుమంతరావు (౧౮౬౭–౧౯౨౦)

జల్లేపల్లి హనుమంతరావు గారు శ్రీకాకుళము జిల్లాలోని శ్రీకాకుళము పట్టణములో ౧౮౬౭లో జన్మించారు. హనుమంతరావు గారు లచ్చమ్మ వెంకటేశ్వర్లు గార్ల ఏకైక కుమారుడు. జల్లేపల్లి వారు కాసలనాటి బ్రాహ్మణ కులానికి చెందినవారు. వీరి కుటుంబము చాలా పేదకుటుంబము.

హనుమంతరావు గారు పేదరికము మూలంగా వారాలు చేసుకొని చదువు సాగించారు. ఆరోజుల్లో పేద బ్రాహ్మణ విద్యార్థులు మధూకరం చేయడం, వారాలు చేసుకోవడం అనేది చాలా సహజమయిన విషయము. దీనికి కారణము బ్రాహ్మణ మతములో డబ్బుకి ప్రాధాన్యత లేకపోవడము, బిచ్చమెత్తుకొనటము గౌరవమనే అభిప్రాయము కావచ్చు. (సుప్రసిద్ధ గాయకుడైన ఘంటసాల వెంకటేశ్వర్రావు గారి ఆత్మకధ చూడండి).

హనుమంతరావు గారు ఎఫే పూర్తి చేసుకొని, కొంతకాలము పాటు ఉపాధ్యాయ వృత్తి కొనసాగించారు. ఉద్యోగము చేసుకొంటూనే వారు తమ చదువు కొనసాగించి బిఏ, ప్లీడరు పరీక్షలు పూర్తి చేసి, ప్రభుత్వ ప్లీడరుద్యోగము చేపట్టారు. ప్లీడరు వృత్తిలో వీరు చాలా డబ్బు గడించారు. కాని తమ చిన్ననాటి పేదరికాన్ని మరువకుండా, బీద విద్యార్థులకు చదువు చెప్పించడమేగాక, ఇండ్లను కూడ దానము చేసారుట.

హనుమంతరావు గారు ఎఫే చదువుతున్న రోజులనుంచే తమ స్వతంత్ర అభిప్రాయాలను వ్యక్తపరచేవారు. వారు యతిప్రాసానిర్ణయము అనే పుస్తకాన్ని రచించి ౧౮౯౭లో అచ్చొత్తించారు. ఈ పుస్తకములో తెలుగు కవిత్వములో యతిప్రాసలు చందస్సులు అవసరములేదని వాదించారు. తమ వాదనకు ఉదాహరణగా, ఈ చిన్నపుస్తకములోనే వారు విలియము కౌపరు గారి "మాతల్లి


Copyright © 1998-2005 Vepachedu Educational Foundation, Inc. USA. All rights reserved.
http://www.vepachedu.org

♣శ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీ♣శ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీ♣

చిత్తరువు" అనే ఖండకావ్యాన్ని తెలుగులోకి తమ ఇచ్చానుసారముగ అనువదించి ప్రచురించారు.

హనుమంతరావు గారు బ్రాహ్మణ సాంప్రదాయము ప్రకారము సంస్కృత భాషను నేర్చుకున్నారు. వారు ఆంధ్రసంస్కృత భాషలలో ఉద్దండ పండితులేకాక, ఆంగ్లహింది భాషలలో కూడ మేటి పండితులు. వారింటిలో ఒక పుస్తకభాండాగారముండేది.

హనుమంతరావు గారు చాలా గ్రంధాలను రచించి ప్రచురించారు. అందులో ముఖ్యమయినవి: శివోద్వాహమనే నాటకము, సుసేన విజయము –షేక్స్పియరు గారు వ్రాసిన సింబలీను అనే నాటకానువాదము, స్త్రీవిద్యాభ్యాసము – సిడ్నీ స్మిత్తు గారు స్త్రీవిద్యపై వ్రాసిన వ్యాసము, శంకరాచార్యచరిత్ర, శ్రీమద్భాగవత శిరము –భగవద్గీతాతత్వము, పుష్పదంతవిరచిత సంస్కృత మహిన్నుస్తోత్రమునకు ఆంధ్రవ్యాఖ్య, తెలుగులో తులసీదాసు గారి హిందీ రామాయన్ మొదలయినవి.



***Copyright © 1998-2005 Vepachedu Educational Foundation, Inc. USA. All rights reserved.***